తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్ర ప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 169 విజయవాడ సంపాదకులు బి.అనిల్ కుమార్ 17-నవంబర్ 2024 పేజీలు : 10 వెల రూ.6/



# తప్పు చేయలేదు!

## అందుకే ధైర్యంగా నిలబడ్డాను అభివృద్ధి.. సంక్షేమం!

1995లో నేను తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాను. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఇంటర్నెట్ విప్లవం జరిగింది. వీటిని ప్రజల కోసం ఉపయోగించాలనుకున్నాను. ప్రజలతో నా ఆలోచనలను పంచుకుని వేర్వేరు కార్యక్రమాలను చేపట్టాను. 1999లో కూడా విజయం సాధించాను. అయితే ప్రజల ఆలోచనలను దాటి ముందుకు నడిచినందుకు రెండుసార్లు ఓడిపోయాను. దానివల్ల అభివృద్ధి ఆగిపోయింది. నరేంద్ర మోదీ అలా కాదు. ప్రజలను తనతో పాటు వెంట తీసుకుని ముందుకు వెళుతున్నారు. ఇప్పుడు నాకు ఒక స్పష్టత వచ్చింది. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలను నాతో పాటు ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నాను. వివరాలు 2లో



**బీజేపీ మతతత్వ పార్టీ కాదు..**

# మానవత్వ పార్టీ

**బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో హిందువులకు రక్షణ లేదు**
**భారత్‌లో ఇతర మతాల హీరోలనూ అభిమానిస్తారు**
**దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యం.. ఆ పార్టీని గెలిపించండి**
**మహారాష్ట్ర ప్రచారంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్**

కుభీర్/మద్నూర్/అమరావతి, నవంబరు16 : బీజేపీ అంటే మతతత్వ పార్టీ కాదని, మానవత్వ పార్టీ అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో హిందువులకు రక్షణ లేదని.. భారతదేశంలో మాత్రం ఇతర మతాల హీరోలను ప్రజలు అభిమానిస్తారని పేర్కొన్నారు. శనివారం మహారాష్ట్రలో వివిధ నియోజకవర్గాల్లో పవన్ ప్రచారంలో వివరాలు 2లో



# సీఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

**14న గుండె సంబంధ సమస్యతో ఆస్పత్రికి.. అక్కడే చికిత్స పొందుతూ తుదిశ్వాస**
**విషయం తెలిసి హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు**
**తమ్ముడి పార్థివదేహానికి నివాళులు.. నేడు నారావారిపల్లిలో అంత్యక్రియలు**

తిరుపతి/రాయదుర్గం/అమరావతి/న్యూఢిల్లీ, నవంబరు 16: ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు(72) శనివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఈ నెల 14న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. రెండు రోజులుగా ఆరోగ్యం విషమించడంతో వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచి అత్యాధునిక చికిత్స అందించారు. వివరాలు 2లో





# జగన్ నిర్వాకంతోనే టిడ్కో ఇళ్లు నాశనం

**కక్షగట్టి లబ్ధిదారులను మార్చేశారు**
**పాలన అనుమతి లేకుండా వైసీపీ రంగులు**
**5 లక్షల ఇళ్లలో 2.38 లక్షలు రద్దు**
**52 వేల ఇళ్లను అర్ధంతరంగా నిలిపేశారు**
**కక్షగట్టి లబ్ధిదారులను మార్చేశారు**
**5 లక్షల ఇళ్లలో 2.38 లక్షలు రద్దు**
**52 వేల ఇళ్లను అర్ధంతరంగా నిలిపేశారు**
**కాంట్రాక్టర్లకు 540 కోట్ల బిల్లులు పెండింగ్**
**అక్రమాలన్నింటిపైనా విచారణ చేస్తున్నాం**
**అసంపూర్తి ఇళ్లకు రూ.5200 కోట్లు కావాలి**
**రుణం తీసుకుని ఆ ఇళ్లన్నీ పూర్తి చేస్తాం**
**అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి**

అమరావతి, నవంబరు 16 : రాష్ట్రవ్యాప్తంగా గతంలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లు మాజీ సీఎం జగన్ పిచ్చిచేష్టలతో సర్వనాశమయ్యాయని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ధ్వజమెత్తారు. 2లో

# తప్పు చేయలేదు!

అందుకే ధైర్యంగా నిలబడ్డాను అభివృద్ధి.. సంక్షేమం!

1995లో నేను తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాను. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఇంటర్నెట్ విప్లవం జరిగింది. వీటిని ప్రజల కోసం ఉపయోగించాలనుకున్నాను. ప్రజలతో నా ఆలోచనలను పంచుకుని వేర్వేరు కార్యక్రమాలను చేపట్టాను. 1999లో కూడా విజయం సాధించాను. అయితే ప్రజల ఆలోచనలను దాటి ముందుకు నడిచినందుకు రెండుసార్లు ఓడిపోయాను. దానివల్ల అభివృద్ధి ఆగిపోయింది. నరేంద్ర మోదీ అలా కాదు. ప్రజలను తనతో పాటు వెంట తీసుకుని ముందుకు వెళుతున్నారు. ఇప్పుడు నాకు ఒక స్పష్టత వచ్చింది. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలను నాతో పాటు ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నాను.

మాకు కొత్త కాదు..

కేంద్రంలో మేం కీలక పాత్ర పోషించడం ఇదే తొలిసారి కాదు. వాజపేయి ప్రభుత్వానికి ఎలాంటి షరతులూ లేకుండా, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆరున్నరేళ్లు మద్దతు ఇచ్చాం. గతంలో పార్లమెంట్‌లో ప్రతిపక్ష పాత్ర పోషించాం. ఆ సమయంలో బీజేపీకి రెండు సీట్లే వస్తే టీడీపీకి 35 సీట్లు వచ్చాయి. వాజపేయి బీజేపీని నిర్మిస్తే మోదీ పటిష్ఠం చేసి సుస్థిరం చేశారు. ఒకప్పుడు 2 సీట్లు ఉన్న బీజేపీ ఇప్పుడు పదకొండేళ్లుగా పరిపాలిస్తోంది. భవిష్యత్తులో కూడా ఈ ప్రభుత్వం కొనసాగుతుంది.

ఏ కేసూ లేకున్నా గత సర్కారు అరెస్టు చేసింది
ప్రజలు నాకు అండగా నిలిచారు
ఏపీలో మేం గెలుస్తామని ముందే ఊహించా
దేశం కోసం మోదీతో కలిసి పనిచేస్తున్నాం
అభివృద్ధి, సంక్షేమం.. ప్రజలతో కలిసి ముందుకు!
సోషల్ సైకోలకు అడ్డుకట్ట వేయాల్సిందే
లేదంటే భవిష్యత్తులో చాలా నష్టం
సంకీర్ణంలో చిన్నచిన్న సమస్యలు మామూలే
కలిసి మాట్లాడుకుంటే అన్నిటికీ పరిష్కారం
హిందూస్థాన్ టైమ్స్ సదస్సులో చంద్రబాబు

ఇదీ మోదీ బలం..

మహోన్నత దేశం కోసం మేం బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం. మోదీ బలమైన నాయకుడు. ఆయనది ఆధునిక ప్రగతి శీల దృక్పథం. సంస్కరణలు, ఇంటర్నెట్ విప్లవం, టెక్నాలజీలను ఉపయోగించి తర్వాతి స్థాయి విప్లవాన్ని నరేంద్రమోదీ సృష్టించారు. ప్రపంచంలో 7.5–8 శాతం జీడీపీ వృద్ధి రేటు ఉన్న దేశం భారత్ మాత్రమే. ఇది మోదీ నాయకత్వంలో భారత దేశం పుంజుకున్న శక్తి. కలిసికట్టుగా కృషి చేస్తే 10 శాతం మించి జీడీపీ వృద్ధి సాధించే అవకాశాలున్నాయి.

**న్యూఢిల్లీ, నవంబరు 16:**

ఎలాంటి కేసూ లేకున్నా, ఏ తప్పూ చేయకున్నా గత వైసీపీ ప్రభుత్వంలో తనను అరెస్టు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తప్పు చేయలేదన్న ధైర్యంతోనే బలంగా నిలబడ్డానన్నారు. గత ఎన్నికల్లో ఏపీలో కూటమి గెలుస్తుందని నూటికి నూరు శాతం ముందే ఊహించానని తెలిపారు. ఓట్లు చీలిపోకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముందుకు వచ్చారని, ఆ తర్వాత బీజేపీ కూడా కూటమిలో చేరిందని చెప్పారు. దేశ భవిష్యత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి పని చేస్తున్నామని వివరించారు. మోదీ హయాంలో భారతదేశం అగ్రరాజ్యంగా మారి తీరుతుందన్నారు. శనివారం ఢిల్లీలో హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో చంద్రబాబు మాట్లాడారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ తల్లి, చెల్లిపై ఆ పార్టీ నాయకులే సోషల్ మీడియాలో అత్యంత దారుణంగా, వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్‌లో తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు పెడుతున్నవారిని నియంత్రించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హిందూస్థాన్ టైమ్స్ నేషనల్ పొలిటికల్ ఎడిటర్ సునేత్రా చౌదరి అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు ఇచ్చిన సమాధానాలివి.

మీరు నెల రోజులకుపైగా జైలులో గడిపారు.
జైలు జీవితం మనల్ని మార్చేస్తుందని
చాలామంది అంటారు. మీరేమంటారు?

చంద్రబాబు: నా జీవిత కాలంలో మర్యాదల్ని, పద్ధతులను పాటించాను. చాలా క్రమశిక్షణతో ఉన్నాను. ఎన్నో ప్రభుత్వ విధానాలను నిర్ణయించాను. ఎవరూ నన్ను వేలె త్తి చూపలేదు. కొందరు కోర్టుకు కూడా వెళ్లాలనుకున్నా నాకు వ్యతిరేకంగా ఏమీ రుజువు చేయలేకపోయారు. కానీ... గత ప్రభుత్వంలో ఎలాంటి కేసు లేకుండా నన్ను అరెస్టు చేశారు. నోటీసు ఇచ్చారు. నా జీవితంలో ఇలాంటిది జరగకూడదని నేను అనుకున్నాను. నేనెంత జాగ్రత్తగా ఉన్నా అది జరిగింది. నేను తప్పు చేయలేదు. అందుకే పూర్తి విశ్వాసంతో నిలబడ్డాను. భయపడకూడదని, నైతికంగా కుంగిపోకూడదని అనుకున్నాను. 53 రోజుల జైలు జీవితాన్ని ధైర్యంతో, విశ్వాసంతో గడిపాను. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు 80 దేశాల్లో నాకు మద్దతుగా జనం రోడ్లపై నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలు అండగా నిలిచారు. దీంతో మరింత శక్తి పుంజుకున్నాను. మరింత పట్టుదలతో ప్రజల కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాను.

జాతీయ స్థాయిలో మోదీ నాయకత్వం వల్ల ఎన్డీయే విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా మాకు తోడ్పడింది. గత ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఓట్లు చీలిపోకూడదని ముందుకు వచ్చారు. ఆ తర్వాత బీజేపీ కూడా చేరింది. మూడు పార్టీలు చేరడం వల్ల ప్రజలకు విశ్వాసం పెరిగింది. 93 శాతం స్ట్రైక్ రేట్, 57శాతం ఓటు శాతంతో విజయం సాధించాం. ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే వచ్చాయి. కొన్ని స్థానాల్లో మాకు బలహీనమైన అభ్యర్థులు ఉండడం వల్ల వారికి ఆ మాత్రం దక్కాయి. ప్రజలు చాలా తెలివైనవారు. అన్నీ గమనిస్తారు. వారు బయటపడరు. సరైన సమయంలో బయటకు వచ్చి నిర్ణాయక తీర్పు ప్రకటిస్తారు. ఏపీలో అదే జరిగింది.

బీజేపీ 240 సీట్లకే పరిమితమవుతుందని ఊహించారా?

బీజేపీకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. ఆంధ్రప్రదేశ్ గురించి మాకు పూర్తి స్పష్టత ఉన్నది. ఏకపక్ష ఎన్నికలు జరుగుతాయని అందరూ ఊహించారు. కొన్ని సర్వేలు వక్రీకరించి చూపాయి. హేతుబద్ధత అవసరం.

మీ మంత్రుల్లో ఒకరిపై, పరిస్థితులపై పవన్‌కల్యాణ్ కొంత విమర్శనాత్మకంగా మాట్లాడుతున్నట్లుంది! సంకీర్ణ ధర్మం అంటే ఏమిటి?

ఒక కుటుంబంలో ఎప్పుడూ ఇలాంటివి ఉంటాయి. ఏకాభిప్రాయ సాధన ఎలా తేవడం అనేది ఎంతో ముఖ్యం. ఒకరు మరొకరిని ఎలా గౌరవించుకుంటారన్నది ముఖ్యం. రాజకీయాల్లో కూడా ఇవే సూత్రాలు వర్తిస్తాయి. కొన్నిసార్లు కొందరు వేరుగా స్పందిస్తారు. ఏదో ఒక సమాచారం ఆధారంగా మాట్లాడతారు. కానీ మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. అదే మేము చేస్తున్నాం. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకున్నంత వరకూ మేము కలిసి ఉంటాం, కలిసి పనిచేస్తామన్న విశ్వాసం మాకుంది.

తమిళనాడు సీఎం స్టాలిన్‌లాగే మీరు కూడా మరింతమంది పిల్లలను కనాలని పిలుపునిచ్చారు. దక్షిణాదిన ఎంత మంది పిల్లలుండాలి?

గతంలో నేను బ్రేక్ సైలెన్స్– టాక్ ఎబౌట్ ఎయిడ్స్ అనే నినాదాన్ని ఇచ్చాను. ఇప్పుడు బ్రేక్ సైలెన్స్–టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్ అని పిలుపునిస్తున్నాను. యూరప్, చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో వయోధికులు ఎక్కువై పోయారు. ప్రస్తుతం దక్షిణాదిన ఈ సమస్య ప్రారంభమైంది. 1950లో ఫెర్టిలిటీ రేటు 5.6–6 ఉండేది. ఇప్పుడు 1.6 మాత్రమే. ఇది ఇంకా తగ్గితే సమస్య మొదలవుతుంది. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌ను ప్రమోట్ చేయాలనుకుంటున్నాను. అలా చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. దేశంలో 145 కోట్ల జనాభా ఉంది. సరిగా ప్లాన్ చేస్తే 30–40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పనులు చేస్తారు. దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు ఎలాగైతే మనదగ్గరికి వచ్చి పరిపాలించారో, మనం కూడా అలాగే ప్రపంచ దేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలవచ్చు.

సోషల్ మీడియాలో బ్రౌజింగ్ చేస్తారా?

చంద్రబాబు: సోషల్ మీడియాలో ఏం జరుగుతుందో చూసే సమయం నాకు ఉండదు. కానీ గవర్నెన్స్‌కు అవసరమయ్యే వాటిని ఉపయోగించుకుంటున్నాము. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొస్తున్నాం. దీని ద్వారా అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు, పౌరసేవలను చివరి వ్యక్తి వరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఈ రోజుల్లో డేటా అంటే సంపద. క్వాలిటీ డేటాతో అద్భుతాలు సాధించవచ్చు. ఏఐ, డీప్ టెక్నాలజీతో వ్యవసాయం, పశువైద్యం, ఆరోగ్యం వంటి రంగాల్లో నిజమైన, కచ్చితమైన పరిష్కారాలను సాధించవచ్చు. ఏఐ, డీప్ టెక్నాలజీతో ప్రపంచంలో ఏ మూలన ఉన్నా స్మార్ట్‌ఫోన్‌తో ఏ పనులైనా చేసుకోవచ్చు.

ఎన్డీయే 3.0 ప్రత్యేకత ఏమిటి?

చంద్రబాబు: ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్డీయే హయాంలో భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. గత పదేళ్లుగా ఆయన భారత్ ప్రాధాన్యం పెంచారు. ఇప్పుడు ప్రపంచంలో భారత్ ముద్ర బలంగా ఉన్నది. 2047 కల్లా వికసిత్ భారత్ ఏర్పడాలని మోదీ కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో మొదటి లేదా రెండో స్థానాన్ని సాధించగలదనే పూర్తి విశ్వాసం నాకుంది. ఇప్పటికే భారత్ మూడో స్థానాన్ని సాధించడం ఖాయమైంది.

దేశ ప్రగతికి ఇవీ సూచనలు...

దైనందిన జీవితంలో అన్ని పనులలో డీప్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని, అప్పుడే దేశం గొప్పగా ఎదుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఈ లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.

దేశ సమగ్రాభివృద్ధికి సూచనలివీ

'జీరో పావర్టీ'ని సాధించాలి

ఉన్నతస్థాయి జనాభాలో మొదటి 10శాతం మంది అట్టడుగున ఉన్న 10–15 శాతం మందిని దత్తత తీసుకుని వారిని ముందుకు నడిపించాలి.

దేశంలో ఉద్యోగాల కల్పన జరగాలి. మానవ వనరుల అభివృద్ధితో పాటు నైపుణ్యాలను కాలానుగుణంగా పెంపొందించుకోవాలి.

రాబోయే 20 ఏళ్లలో దేశానికి అవసరమయ్యే మానవ వనరులు, నైపుణ్యాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

దేశంలో నీటి భద్రత కోసం నదులను అనుసంధానించాలి. వ్యవసాయంపై దృష్టి కేంద్రీకరించాలి.

# జగన్ నిర్వాకంతోనే టిడ్కో ఇళ్లు నాశనం

## కక్షగట్టి లబ్ధిదారులను మార్చేశారు

పాలన అనుమతి లేకుండా వైసీపీ రంగులు
5 లక్షల ఇళ్లలో 2.38 లక్షలు రద్దు
52 వేల ఇళ్లను అర్ధంతరంగా నిలిపేశారు
కక్షగట్టి లబ్ధిదారులను మార్చేశారు
5 లక్షల ఇళ్లలో 2.38 లక్షలు రద్దు
52 వేల ఇళ్లను అర్ధంతరంగా నిలిపేశారు
కాంట్రాక్టర్లకు 540 కోట్ల బిల్లులు పెండింగ్
అక్రమాలన్నింటిపైనా విచారణ చేస్తున్నాం
అసంపూర్తి ఇళ్లకు రూ.5200 కోట్లు కావాలి
రుణం తీసుకుని ఆ ఇళ్లన్నీ పూర్తి చేస్తాం
అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి

**అమరావతి, నవంబరు 16 :**

రాష్ట్రవ్యాప్తంగా గతంలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లు మాజీ సీఎం జగన్ పిచ్చిచేష్టలతో సర్వనాశమయ్యాయని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ధ్వజమెత్తారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులను కక్ష గట్టి మరీ మార్చేశారని మండిపడ్డారు. లబ్ధిదారులు మీద రుణాలు తీసుకుని వాడేసుకున్న గత వైసీపీ ప్రభుత్వం అడ్వాన్సులుగా కట్టిన డీడీలను కూడా బ్యాంకుల్లో ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడిందని చెప్పారు. టీడీపీ హయాంలో కట్టిన టిడ్కో ఇళ్లకు వేసిన మంచి రంగులను చెరిపేసి.. వైసీపీ రంగులు వేయించారని మండిపడ్డారు. వైసీపీ ప్రభు త్వం అక్రమాలన్నింటిపై దర్యాప్తునకు ఆదేశిస్తామని చెప్పారు. బిల్లులు రాక ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టర్ల సమస్యపై కమిటీ వేస్తామని, ఆ కమిటీ ఇచ్చే నివేదికపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. శనివారం శాసనసభలో టిడ్కో ఇళ్లపై జరిగిన స్వల్పకాలిక చర్చలో కూటమి ఎమ్మెల్యేల ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానాలిస్తూ.. టిడ్కో ఇళ్ల వ్యవహారంలో ఇప్పటివరకు ఏం జరిగిందనేది పూసగుచ్చినట్లు సభకు వివరించారు.

కక్షసాధింపు ధోరణితో నాశనం..

"గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను జగన్ పూర్తిగా నాశనం చేశాడు. 2022 కల్లా ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని 2014–19 మధ్య కాలంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయించారు. అప్పుడు పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రిగా కేంద్రంలో వెంకయ్యనాయుడు ఉన్నారు. ఆయనతో కలిసి పలుమార్లు చర్చలు జరిపి దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువగా 7,01,481 టిడ్కో ఇళ్లు ఏపీకి మంజూరు చేయించాం. వీటిలో తొలుత 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చాం. 4,54,704 ఇళ్ల నిర్మాణానికి 2017 జూలైలో టెండర్లు పిలిచి వెంటనే ఆ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాం. రాష్ట్రంలో ప్రభుత్వం మారే సమయానికి అంటే 2019, మే నాటికి 77,371 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశాం. అయితే తర్వాత వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో పేదల కోసం కట్టిన ఇళ్లను సర్వనాశనం చేసేసింది. టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన 5 లక్షల ఇళ్లలో 2,38,368 ఇళ్లను రద్దు చేసేసింది. 2,62,640 ఇళ్లను మాత్రమే ఉంచారు. వాటిలో కేవలం 57 వేల ఇళ్లను మాత్రమే మౌలిక సదుపాయాలతో గత ఐదేళ్లలో పూర్తి చేశారు. అంతకుముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో 90 శాతం వరకు పూర్తి చేసిన మరో 1.10 లక్షల ఇళ్లను పూర్తి చేసినట్లు చెబుతున్నా.. అవి పేరుకు మాత్రమే. ఇక మిగిలిన ఇళ్లన్నీ అలాగే వదిలేశారు.

ఇష్టానుసారం మార్చేశారు

టీడీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లకు ఎంపిక చేసిన లబి?దారుల్లో చాలామందిని జగన్ ప్రభుత్వం ఇష్టానుసారం మార్చేసింది. 25 శాతం కంటే తక్కువ పనులు పూర్తయిన ఇళ్లను పూర్తిగా నిలిపివేశారు. ఇలా 52 వేల ఇళ్లను అర్ధంతరంగా నిలిపివేయడం వల్ల రూ. 339 కోట్ల ప్రజాధనం వృథా అయ్యింది. పనులు చేసిన కాంట్రాక్టర్లకు రూ. 540 కోట్ల బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టేశారు. కరోనా సమయంలో మొబిలైజేషన్ అడ్వాన్సులపై వీవరింగ్ రూ. 110 కోట్లు పెండింగ్ ఉంది. డీవియేషన్ ఆఫ్ ఐటమ్స్ కింద రూ. 1,225 కోట్లు పెండింగ్ ఉంది. ప్రైస్ అడ్జెస్టమెంట్ రూ. 189 కోట్లు పెండింగ్ ఉంది. ఈ విధంగా టిడ్కో ఇళ్లను అన్ని విధాలుగా నాశనం చేశారు. దీనిపై అధికారులు విచారణ చేస్తున్నారు. ఇళ్లపై వైసీపీ రంగులు మార్చడానికి ప్రభుత్వం నుంచి పరిపాలనాపరమైన అనుమతి ఇవ్వలేదు. టెండర్లు పిలవలేదు. కేవలం నోటి మాటతో రూ. 300 కోట్లతో రంగులు మార్చేశారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇంతవరకు డబ్బులు చెల్లించలేదు. నిర్మాణం పూర్తికాకుండానే 40,571 టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల పేర్లతో జగన్ ప్రభుత్వం రుణాలు తీసుకుంది. ఇప్పుడు ఆ లోన్లు చెల్లించాలంటూ బ్యాంకు అధికారులు లబ్ధిదారులపై ఒత్తిడి తెస్తున్నారు. వారి అకౌంట్లు ఎన్‌పీఏలోకి వెళ్లిపోయాయి. దీనిపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతున్నారు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. తిక్క పనులు చేయడం వల్లే జగన్‌ను అందరూ పిచ్చితుగ్లక్ అంటున్నారు.

టిడ్కో ఇళ్లను క్వాలిటీగా కట్టించాం

ముఖ్యమంత్రి చంద్రబాబు టిడ్కో ఇళ్ల ఫైల్ నా దగ్గరకు పంపుతూ.. ప్రతి మహిళ తన భర్త, పిల్లలతో ఆనందంగా జీవించేలా ఇళ్లు కట్టించమని, ఎంత ఖర్చయిన ఫర్వాలేదని చెప్పారు. ముఖ్యమంత్రి నాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి మంచి నాణ్యతతో ఇళ్లు కట్టించాం. 365 చదరపు అడుగుల ఇళ్లకు అడ్వాన్సుగా రూ. 50 వేలు, 430 చదరపు అడుగుల ఇళ్లకు రూ. లక్ష చొప్పున లబ్ధిదారులు ముందుగానే చెల్లించాలని నిర్ణయించగా.. లబ్ధిదారులు ఆనందంగా ముందుకు వచ్చారు. కానీ జగన్ చేసిన దుర్మార్గ పనుల వల్ల లబ్ధిదారులకు ఇప్పటికీ ఇళ్లు ఇవ్వలేదు. అడ్వాన్సు తిరిగి చెల్లించకుండా నిండా ముంచేశారు. టిడ్కో ఇళ్ల సముదాయాల్లో ఆర్థిక కార్యకలాపాల కాంప్లెక్స్ కోసం 5 నుంచి 10 ఎకరాలు కేటాయించాం. వాటిని కూడా లేకుండా చేశారు.

# బీజేపీ మతతత్వ పార్టీ కాదు.. మానవత్వ పార్టీ

బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో హిందువులకు రక్షణ లేదు
భారత్‌లో ఇతర మతాల హీరోలనూ అభిమానిస్తారు
దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యం.. ఆ పార్టీని గెలిపించండి
మహారాష్ట్ర ప్రచారంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్

**కుభీర్/మద్నూర్/అమరావతి, నవంబరు16 :**

బీజేపీ అంటే మతతత్వ పార్టీ కాదని, మానవత్వ పార్టీ అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో హిందువులకు రక్షణ లేదని.. భారతదేశంలో మాత్రం ఇతర మతాల హీరోలను ప్రజలు అభిమానిస్తారని పేర్కొన్నారు. శనివారం మహారాష్ట్రలో వివిధ నియోజకవర్గాల్లో పవన్ ప్రచారంలో పాల్గొన్నారు. లాతూర్‌లో బీజేపీ అభ్యర్థి అర్చన పాటిల్, నాందేడ్ జిల్లా భోకర్ నియోజకవర్గం అభ్యర్థి శ్రీజయ చవాన్ కోసం ఎన్నికల ప్రచారం చేశారు. లాతూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గొన్నారు. నాందేడ్ జిల్లా బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్, సనాతన ధర్మం, దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యమని, ఆ పార్టీని గెలిపించాలని కోరారు. మహారాష్ట్రలో సనాతన ధర్మ రక్షణ కోసం ఛత్రపతి శివాజీ, శివసేన వ్యవస్థాపకుడు బాల్‌థాక్రే చేసిన సేవలను కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని చూడాలన్నారు. ఆర్టికల్ 370 రద్దు, దేశ ప్రజల కల అయోధ్య రామమందిర నిర్మాణాన్ని నెరవేర్చారని అన్నారు. 30 కోట్లమంది గ్రామీణ మహిళలకు జనధన్ యోజన బ్యాంకు ఖాతాలను తెరిపించి స్వయం ఉపాధి కల్పిస్తున్నారని పేర్కొన్నారు. 12 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ పథకాన్ని వర్తింపజేశారని తెలిపారు. పాలాజ్ సత్యగణేష్ ఆలయంలో పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులతో మాట్లాడి.. ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. కాగా, బహిరంగ సభలో అభిమానులు కేకలు వేయడంతో "మీరంతా సరిహద్దు తెలంగాణ వాసులని అర్థమైంది"అని పవన్ అన్నారు. తెలంగాణ ఉద్యమ గడ్డ అని కొనియాడుతూ.. బండెనుక బండి గట్టి పదహారు బండ్లు గట్టి అనే పాటను పాడారు.

మహారాష్ట్ర కర్మభూమి

మహారాష్ట్ర నేల సంస్కృతి, సంప్రదాయాల కలబోతని, ఛత్రపతి శివాజీ మహారాజ్ తన పోరాట పౌరుషం నింపిన గడ్డ అని పవన్ అన్నారు. డా.బీఆర్ అంబేడ్కర్ లాంటి మహనీయులను దేశానికి అందించిన గడ్డ మహారాష్ట్ర అని, కర్మభూమి అయిన మహారాష్ట్ర దేశానికి ఓ స్ఫూర్తి మంత్రమని పేర్కొన్నారు. పోరాటంలో ముందుండే మరాఠా ప్రజలను కలుసుకోవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. జీవితంలో పదవులు ముఖ్యం కాదని... జాతి, దేశం కోసం పాటుపడే ఆలోచన అత్యుత్తమని నమ్మే బాల్‌థాక్రే సిద్ధాంతాలు తనకు స్ఫూర్తి అని చెప్పారు.

# సీఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

తిరుపతి/రాయదుర్గం/అమరావతి/న్యూఢిల్లీ, నవంబరు 16:

ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు(72) శనివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఈ నెల 14న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. రెండు రోజులుగా ఆరోగ్యం విషమించడంతో వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచి అత్యాధునిక చికిత్స అందించారు. అయినప్పటికీ ఆయన శరీరం చికిత్సకు సహకరించలేదని, మధ్యాహ్నం 12.45గంటలకు కార్డియాక్ అరెస్టుతో తుదిశ్వాస విడిచారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఆయనకు భార్య ఇందిర, కుమారులు గిరీశ్, రోహిత్ ఉన్నారు. వీరిలో రోహిత్ సినీనటుడు కాగా, గిరీశ్ గల్ఫ్‌లో వ్యాపారం చేస్తున్నారు. సోదరుడి ఆరోగ్యం విషమించిన వార్త తెలియగానే ఢిల్లీలో ఉన్న చంద్రబాబు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లే కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. తమ్ముడి పార్థివదేహానికి నివాళులర్పించి, ఆయన కుమారులు రోహిత్, గిరీశ్‌ను ఓదార్చారు. రామ్మూర్తినాయుడు భౌతికకాయం ఆదివారం ఉదయం 8 గంటలకు విమానంలో రేణిగుంటకు చేరుకోనుంది. అక్కడి నుంచి 9గంటలకు స్వస్థలమైన చంద్రగిరి మండలం నారావారిపల్లికి తరలించనున్నారు. నారావారిపల్లిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ అంత్యక్రియలకు నారా, నందమూరి కుటుంబీకులు హాజరు కానున్నారు. అలాగే టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు, తెలంగాణ నుంచి సైతం పలువురు నాయకులు హాజరయ్యే అవకాశం ఉంది.

కాణిపాకం ఆలయ అభివృద్ధికి కృషి

కాణిపాకం వినాయక ఆలయం నేడు ఈ స్థాయిలో ప్రాచుర్యంతో పాటు అభివృద్ధి చెందడానికి బీజం వేసింది రామ్మూర్తినాయుడే. చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆయన 1994–99 మధ్య ఈ ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆలయ విస్తరణకు మాస్టర్ ప్లాన్ స్వయంగా రూపొందించారు. రైతులను ఒప్పించి వారి భూములను సేకరించి ఆలయాన్ని విశాలంగా విస్తరించారు. చిత్తూరు– ఐరాల రోడ్డులోని అగరంపల్లి వద్ద ప్రధాన స్వాగత తోరణ నిర్మాణం, అక్కడి నుంచీ కాణిపాకానికి రోడ్డు విస్తరించి డివైడర్లతో కూడిన డబుల్ రోడ్డు నిర్మాణం వంటివి ఆయన చొరవ వల్ల జరిగినవే. ఆలయంలో ఆర్జిత సేవలనూ మెరుగుపరిచి భక్తులు పెరిగేందుకు కారకులయ్యారు.



బాబుకు రాహుల్‌గాంధీ పరామర్శ

కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ సీఎం చంద్రబాబును ఫోన్‌లో పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల సంతాపం

రామ్మూర్తినాయుడు మరణం టీడీపీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలందించారని గుర్తు చేశారు. మంత్రులు అచ్చెన్నాయుడు, పార్థసారథి, అనిత, నారాయణ, సత్యప్రసాద్, జనార్దన్‌రెడ్డి, బాలవీరాంజనేయస్వామి, సవిత, దుర్గేశ్, రాంప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కోంద్రు మురళి, జయనాగేశ్వర్‌రెడ్డి, కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ తదితరులు సంతాపాన్ని తెలియజేశారు. కాగా, శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో రామ్మూర్తినాయుడు మృతికి సంతాపం తెలియజేస్తూ, ఆయన చిత్రపటానికి పార్టీ నేతలు నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పదిహేనేళ్లుగా అనారోగ్యంతో..

2004 ఎన్నికల అనంతరం ఆయన ఆరోగ్యం క్షీణించింది. అల్జీమర్స్ లక్షణాలతో కుటుంబసభ్యులు సహా పరిచయస్తులను గుర్తించలేకపోయేవారు. చంద్రబాబు చొరవ తీసుకుని కేరళలో ప్రత్యేకంగా ఆయుర్వేద వైద్యం కూడా ఇప్పించారు. పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో ఆయన ఇంటికే పరిమితమయ్యారు. కుటుంబీకులు ఆయన్ను గత పదిహేనేళ్ల నుంచీ జాగ్రత్తగా చూసుకుంటూ వస్తున్నారు. అనారోగ్యానికి వయోభారం తోడవడంతో సమస్యలు పెరిగాయి. గత ఐదేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటున్నారు.

# పత్రికా విలువలు కాపాడాలి.



## -ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అజాద్

అక్షర విజేత:చింతలపూడి

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జిల్లాలో నే సీనియర్ పాత్రికేయుడు ఎస్.ముర్తాజాలి ని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రింట్ మీడియా అధ్యక్షుడు యస్ కె. అజాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికా విలువలు,జర్నలిజం ను కాపాడే బాధ్యత అందరి పై ఉంది అని,ప్రభుత్వం జర్నలిస్ట్ లకు సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు ఎస్ కె అమీర్ పాషా, పాత్రికేయులు దేవ కృపావరం,లతీఫ్,సురేష్,సంజయ్, ముత్తే శ్వర్రావు,బాలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

## -దేవరపల్లి ఎంఈఓ 2 అప్పారావు

అక్షర విజేత, దేవరపల్లి



నేటి యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరపల్లి ఎంఈఓ 2 అప్పారావు సూచించారు దేవరపల్లి శాఖ గ్రంథాలయంలో57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన సమూపార్జనకు ఎంతగానో బాధపడతాయని బాల బాలికలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకురాలు జి. అనిత, విశ్రాంత ఉపాధ్యాయుడు వీవీఎస్ రామారావు, పాల్గొన్నారు గ్రంథలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు కార్యక్రమంలో భూపతి రాజు విద్యాసంస్థల విద్యార్థులు ఎస్ వెంకటేష్, కిరణ్, మహీధర్ తదితర అధ్యాపకుల పుస్తక ప్రదర్శనలో పాల్గొని,గ్రంథాలయాల విశిష్టతని, కొనియాడారు. అనంతరం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన తిలకించారు.

# డ్యూటికి వెళ్లిన కో ఆపరేటివ్ ఉద్యోగి అదృశ్యం...

అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా ,కోటనందూరు మండలం, అప్పలరాజుపేట గ్రామానికి చెందిన బంగారు వీర వెంకట సత్యనారాయణ(42) లేట్ నాగరాజు కులం-కొప్పుల వెలమ అను ఆసామి తన యొక్క ఏపి05ఈఆర్5892 నెంబరు గల స్ప్లెండర్ మోటార్ సైకిల్ పై కో-ఆపరేటివ్ సొసైటి-కోటనందూరు కి డ్యూటి నిమిత్తం తేదీ 12బి11బి2024న వెళ్ళినట్లు, అప్పటి నుండి తిరిగి ఇంటికి రానట్లు, ఆ రోజు సదరు ఆసామి డ్యూటికి హాజరు కానట్లు, తదుపరి అతని భార్య, భందువులు చుట్టుప్రక్కల అంతా వెతికినట్లు, ఎక్కడా ఆచూకీ తెలియనట్లు, ఈ విషయముపై ఈ రోజు అనగా ది.వి.15.11.2024 వ తేదీన ఉదయం సదరు ఆసామి భార్య కోటనందూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కోటనందూరు పోలీసు స్టేషన్ యస్.ఐ మిస్సింగ్ కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు. సదరు మిస్సింగ్ మ్యాన్ గురించి ఏదైనా సమాచారం తెలిసిన యెడల %జవశ్రీశ్రీ%.నెం.9652498598, 9676575832, లకు గానీ లేదా కోటనందూరు యస్.ఐ ఫోన్ నెం.9440900773, కు గానీ తెలియపరసాలని యస్.ఐ.టి.రామకృష్ణ తేలియజేసారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి పాత్రికేయులు

## -పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బల్ల శ్రీనివాసరావు

అక్షర విజేత, దేవరపల్లి



సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీసి వాటికి పరిష్కారానికి పాత్రికేయులు ఎంతో కృషి చేస్తున్నారని ద పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బల్ల శ్రీనివాసరావు అన్నారు దేవరపల్లి విశ్రాంతి ఉద్యోగుల భవనంలో జాతీయ పత్రిక దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని ప్రింట్ మీడియా విలేకరులను సాలువ తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవానందం కోశాధికారి చిన్ని, దేవరపల్లి పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మామిడి పల్లి వెంకటరావు, గౌరవ అధ్యక్షుడు, కామరాజు, మీడియా మిత్రులు కాసాని వెంకటేశ్వర్లు, గాలం వెంకటేశ్వరరావు, టీవీఎస్ ఎన్ రెడ్డి, పి వినోద్ కుమార్, చిన్నం వెంకటేశ్వరరావు, తోట సత్యనారాయణ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# జనసైనికునికి జనసైనికుల ఆర్థిక సహాయం



అక్షర విజేత విశాఖ బ్యూరో::

79వ వార్డు కేఎస్ఎన్ రెడ్డి నగర్ కు చెందిన నక్కా అప్పలకొండ 21 సంవత్సరాల యువకుడు జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త కొన్ని నెలల క్రితం వృత్తిరీత్యా ఒరిస్సాకు వెళ్ళినప్పుడు దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి కేజీహెచ్ నందు రెండు నెలల పాటు చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు,ఆ కుటుంబానికి సాయంగా అనేకమంది జనసేన నాయకులు వీర మహిళలు కార్యకర్తలు ఆర్థిక సాయం అందించగా శనివారం 79 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ మేడిశెట్టి విజయ్ ఆద్వర్యంలో జనసేన పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ కోన తాతారావు మరియు గాజువాక నియోజకవర్గం జనసేన నాయకులు విందుల వెంకటరమణ చేతుల మీదగా 50వేల రూపాయలు ఆ కుటుంబానికి జనసేన నాయకులు కార్యకర్తల సమక్షంలో అందించారు,ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీ దాసరి శ్రీను,శ్రీ రాయి రమణ,నక్కా చిన్నా,కనాటి రమణ, నక్కా కుమార్,శ్రీ కనాటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వృత్తి పరిరక్షణ కోసం 2000 వేల కోట్లు కేటాయించాలి






అక్షర విజేత మంగళగిరి...!

చేనేతలను విస్మరిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు జరిగిన అన్యాయాన్ని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్ అన్నారు. శనివారం మంగళగిరి పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం మొండి చూపించిందని ఆయన అన్నారు. చేనేత వృత్తి పరిరక్షణ కోసం రెండు వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వైయస్సార్ నేతన్న నేస్తం పేరుతో ప్రతి సంవత్సరం 24 వేల రూపాయలు చొప్పున సుమారు 80000 మంది చేనేత కార్మికులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేస్తే అప్పటి ప్రతిపక్ష నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు లక్షల మంది చేనేత కార్మికులు ఉన్నారని ప్రభుత్వం కేవలం 80000 మందికే నేతన్న నేస్తమా అమలు చేయడం దారుణం అని అన్నారు. మూడు లక్షల మందికి చేనేత కార్మికులకు ఇవ్వాలని అనేక సందర్భాలలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాకరించారని ఆయన గుర్తు చేశారు. ఓటమి ప్రభావం అధికారంలోకి వస్తే సహకార సంఘాలకు పునర్జీవం పోస్తామని చెప్పి పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత రెండు నెలల క్రితం చేనేత శాఖామంత్రి తథితను కలిసినప్పుడు చేనేత పరిశ్రమను పునరుద్ధరించేందుకు అనేక హామీల అమలు చేస్తామని చెప్పారని కానీ నేటిక మీ అమలు కావడం లేదని ఆయన అన్నారు.చేనేత వృత్తి పరిరక్షణకు రెండు వేల కోట్లు కేటాయించి రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులందరికీ నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేయాలని చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేయాలని చేనేత సత్కార సంఘ వ్యవస్థ కాపాడే విధంగా సహకార సంఘాలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆల్ వీవర్స్ ఇండియా బేవర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఇనమాల శివరాంప్రసాద్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, వాస పల్లపురాజు, రామనాథం పరమేశ్వరరావు, బల్ల వెంకటరమణ, గుర్రం చిన్న వీరయ్య, బత్తూరి మోహనరావు, అల్లక తాతారావు, వినాయక రావు, గజవల్లి వెంకటకృష్ణ, దొడ్డి ఈశ్వరరావు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

# రాజకీయ, ఓట్ బ్యాంక్ ప్రయోజనాల కోసమే రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్






అక్షర విజేత మంగళగిరి...!

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పు రద్దు చేయాలి అని మాల సంఘాల అధ్యక్షులు మల్లెల వెంకట్రావు డిమాండ్ చేశారు.శనివారం మంగళగిరి పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కమిషన్ ను నియమించే అధికారం లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్ ఉండగా వేరొక కమిషన్ ను వేయడం వారు కోరుకున్న విధంగా తమ రాజకీయ, ఓటు బ్యాంక్ ప్రయోజనాలు కొరకు మాత్రమే రాజు రంజన్ మిశ్రా కమిషన్ వేశారని ఆయన మండిపడ్డారు. మాల సామాజిక వర్గాన్ని అణిచివేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఏదో విధంగా తప్పుడు లెక్కలతో మాదిగలకు ఎక్కువ ప్రయోజనాలు కల్పించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని వెంకట్రావు అన్నారు. ఇలాంటి తప్పుడు లెక్కలతో ప్రయత్నాలు చేస్తే అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నియమాలు నోటిఫికేషన్ పరిశీలిస్తే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఎంపెరికల్ డేటా క్రిమిలేయర్లను అమలు చేసే విధంగా రాజ్యాంగ వ్యతిరేక కమిషన్ అని ప్రకటిస్తున్నాం అని వెంకట్రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నామని, మాల మహానాడు, మాల మహాసభ, పిలుపునిచ్చాయని మల్లెల వెంకటరావు అన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు, రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్, రాష్ట్ర అధ్యక్షులు, బేతాళ శరత్ బాబు, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు చప్పిడి వెంగళరావు, జై భీమ్ పీపుల్స్ జేఏసీ అంబటి కొండలరావు, జాతీయ అధ్యక్షులు అంబేద్కర్ ఆశయ సమాజ్, దండేల కృష్ణ, జి శుభకర్, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీలు, దళిత సంఘాల నాయకులు, మాల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మల్లేశ్వర ఆలయంలో కూచిపూడి నృత్య ప్రదర్శన





అక్షర విజేత, దేవరపల్లి

దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం లో కూచిపూడి నృత్య ప్రదర్శన మరియు సంగీత కచేరి, భక్తి పాటలు చిన్నారులచే ప్రదర్శించబడింది మానవతా సభ్యురాలు నల్లమాటి లలిత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు బహుమతులు అందించినారు. ఆలయ కమిటీ సభ్యులు చేతుల మీదగా బహుమతి ప్రధానం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఈదుపుగంటి శివరాం ప్రసాద్, కొయ్యలమూడి సురేంద్ర నాథ్ చటర్జీ, మొక్కపాటి శ్రీనివాసరావు, రామకృష్ణ శర్మ అందించినారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వై. సుజన శర్మ చిన్నారుల ను వేదమంత్రాలు తో ఆశీర్వదించి నారు. మరియు కోయలమూడి గీత, భాగ్య పద్మావతి, చంద్రమ్మ, ఈదుపుగంటి విజయలక్ష్మి, రామలక్ష్మి, ఎలమాటి వెంకటలక్ష్మి, మద్దిపాటి బిందు, ఈదుపుగంటి స్వాతి, గొట్టు చంద్రకళ, కరుటూరి లక్ష్మి, తదితరులు మరియు గ్రామ పెద్దలు, భక్తులు,ప్రజలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జేవిఎస్ భాస్కర్ కి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు, అవార్డుల పంట...





## -వే ఫౌండేషన్ ద్వారా మరో ప్రతిపా పురస్కారం.

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, ఇందుగపల్లి గ్రామానికి చెందిన జేవిఎస్ భాస్కర్ కి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు అవార్డుల పంట కొనసాగుతూనే ఉంది. హైదరాబాదుకు చెందిన "వే" ఫౌండేషన్ ద్వారా మరో ప్రతిభా అవార్డు పురస్కారం లభించింది.

'విద్వాన్ సర్వత్ర పూజ్యతే' అన్నట్టుగా సేవకు, సమాజ హితానికి సంబంధించిన అన్ని రంగాలలోను అనేక పురస్కారాలను, సన్మానాలను, అవార్డులను అందుకున్న జేవిఎస్ భాస్కర్ తన సేవా నిరతిని గుర్తింపబడి మరో పురస్కారాన్ని అందుకున్నారు.తెలంగాణ సారస్వత పరిషత్, హైదరాబాద్ లో..వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ప్రతిభా పురస్కారం " అవార్డును అందుకున్నారు.సమాజ హితం, శాంతి స్థాపన ఎల్లప్పుడూ కోరుకునే ఆయన జీవన మార్గం ద్వారా ఎందరో యువతీ యువకులకు రోల్ మోడల్ గా నిలిచారు. వారి భవిష్యత్ కు మార్గ నిర్దేశకులుగా మారారు. జీవితంలో ఎన్నో మెట్లు ఎక్కి, ఒడిదుడుకులను ఎదుర్కొని ఈ రోజు ఎన్నో సంస్థలచే గుర్తింపబడి, దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో తన కీర్తిని చాటుకున్నారూ భాస్కర్.చిన్ననాటి నుంచి సేవా భావజాలంతో గొప్ప నాయకుడు గా ఎదుగుతూ వచ్చారు. బడిలో ఓనమాలు దిద్దేనాటి నుంచే ఆయనలో నాయకత్వ లక్షణాలు బయటపడ్డాయి. స్వామి వివేకానంద, అబ్దుల్ ఖలామ్ వంటి గొప్ప నాయకుల జీవిత చరిత్రలను చదువుకుని అవగతం చేసుకున్న గొప్ప వ్యక్తిత్వం భాస్కర్ కే చెందింది.ఒక పక్క యువతకు, విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు ఇస్తూ, మరో వైపు ఇన్స్పైర్ ఫౌండేషన్ ద్వారా ట్రైనర్స్ ని తయారు చేస్తూ, మరో పక్క జేఎం ఫౌండేషన్, జె వి ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ఈరోజున మరొకసారి తను సాధించిన ఘన విజయాలకు, సేవా తత్పరతకు గాను వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ప్రతిభా పురస్కారం" అవార్డును కైవసం చేసుకున్న భాస్కర్ కు అభినందనలు తెలుపుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేసారు ఇన్స్పైర్ ఫౌండేషన్ సభ్యులు, జేయం ఫౌండేషన్ మరియు జేవిఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు.

## గ్రంథాలయ ఉద్యమ నాయకులకు ఘన నివాళులు



**అక్షర విజేత గోపాలపట్నం::**

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయోద్యమ నాయకుల సంస్మరణ దినోత్సవము గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు,తొలుత గ్రంథాలయోద్యమ నాయకులు పద్మశ్రీ అయ్యాంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు , షియాలీ రామామృత రంగనాథన్ చిత్ర పటాలుకు పారిశ్రామిక శిక్షణా సంస్థ విశ్రాంత ప్రిన్సిపల్ డి. జాకబ్ రాజు,విశ్రాంత ఉపాధ్యాయిని దామరాజు విశాలాక్షి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉధృతం చేయుటలో కీలకపాత్ర పోషించటమే గాకుండా అందరినీ చైతన్య వంతులుగా తీర్చిదిద్ది అక్షరాస్యత ఉద్యమాన్ని నడిపారన్నారు. జైలు జీవితం సైతం గడిపిన మహోన్నతు లన్నారు. ఈ గ్రంథాలయం లో చదువుతున్న పాఠకులతో ముచ్చటించి పలు సూచనలు చేశారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలు అనుకూలం గా వున్నాయని వాటిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు..గ్రంథాలయాధికారి ఎన్ వి నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠకులు ఈశ్వర్,బాలాజీ,గిరి,ధర్మ,విశాల్ తదితరులు పాల్గొన్నారు. కళలు విశిష్టత పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

# కబ్జా చేస్తే.. ఇక కటకటాలే

**-అందిన ఫిర్యాదుల్లో 80శాతం ల్యాండ్ మాఫియాపైనే**

**-సామాన్యుల ఆస్తులకు రక్షణ కవచంగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్**

**-జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**అక్షర విజేత చిలకలూరిపేట**

ల్యాండ్ మాఫియాను ఉక్కుపాదంతో అణచివేసేందుకు కూటమి ప్రభుత్వం పగడ్బందీ చట్టాన్ని తెచ్చిందని,ఇది సామాన్యుల ఆస్తులకు రక్షణ కవచంగా చట్టం ఉండనుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అర్థబలం... అంగబలంతో రెచ్చిపోయిన ల్యాండ్ మాఫియా కట్టడే లక్ష్యంగా నూతన ఆక్రమణల నిషేధిత చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వెల్లడించారు.

80శాతం ఫిర్యాదులు ల్యాండ్ మాఫీయాపైనే

జనసేన పార్టీ నిర్వహిస్తున్న ప్రజావాణిలో అత్యధిక ఫిర్యాదులు ఆస్తుల ఆక్రమణలపైనే వచ్చాయని బాలాజి గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇష్టారీతిన భూకబ్జాలతో ప్రజ, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టారని వివరించారు.ల్యాండ్ మాఫియా, పోలీసులు చేతులు కలిపి భూ కబ్జాలను తెలివిగా సివిల్ వివాదం అంటూ ఉన్నతాధికారులను, చివరకు చట్టాన్ని సైతం తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసి కోట్ల ఖరీదైన అమాయకుల భూములను అప్పనంగా కొట్టేసిన ఉదంతాలెన్నో తమకు అందే ఫిర్యాదుల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూములు, చుక్కల భూములు వంటి వాటిని సైతం తమ మాయాజాలంతో చేతులు మార్చుకున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీడీపీ, జనసేన రాష్ట్ర కార్యాలయాల్లో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారని . మరోవైపు ఐటీ మంత్రి లోకేశ్ కూడా తన నివాసంలో బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరిస్తున్నారని తెలిపారు. . గడిచిన ఐదు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న



ఫిర్యాదుల్లో 80 శాతానికి పైగా ల్యాండ్ మాఫియా సాగించిన భూకబ్జాలపైనే ఉండటం సమస్య తీవ్రతకు అద్దం పడుతుందన్నారు.

**సామాన్యుడికి అండగా చట్టం...**

చట్టం ప్రకారం ఏ వివాదమైనా ఆరు నెలల్లో విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాల్సి ఉంటుందన్నారు. . ఇంతకు ముందు మాదిరిగా కేసు కొట్టేయడం కాదు. భూమి ఆక్రమించినట్లు తేలితే నిందితుడిపై కఠిన చర్యలు ఉండనున్నాయని చెప్పారు.. నిందితుడికి కనీసం 10 నుంచి 14 ఏళ్లకు తక్కువ కాకుండా జైలుశిక్ష విధించనున్నారని,. ఆక్రమించిన భూమి విలువతో పాటు మూడు రెట్ల వరకు నిందితుడి నుంచి నష్ట పరిహారం వసూలు చేయనున్నారని పేర్కొన్నారు. సామాన్యుల ఆస్తుల పరిరక్షణకు కొత్త చట్టం దోహదపడుతుందన్నారు.

## పత్తిపాటి రామదాసు పార్థిదేహానికినివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని సత్యనారాయణ

**అక్షర విజేత గణపవరం**



స్థానిక గణపవరం గ్రామం నాదెండ్ల మండలం అంబేద్కర్ లోని ప్రత్తిపాటి సువర్ణ భర్త ప్రత్తిపాటి రామదాసు అనారోగ్యంతో మృతి చెందగా,వారింటికి వెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని సత్యనారాయణ జంపని రోశయ్యజంపని శ్రీనివాస రావు, జంపని వెంకటేశ్వరరావు లిఫ్ట్ ప్రెసిడెంట్ పెదవల్లి రాము మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెనుమల పెదబాబు , పెనుమల రుద్రయ్య, పెనుమల పౌలు, రాయపాటి ప్రభాకర్, వంగలపూడి రవి, సలికి నిడి శేషయ్య

# రామ్మూర్తి నాయుడు మృతి పై ఎంపీ సిఎం రమేష్ దిగ్భ్రాంతి

**అక్షర విజేత అనకాపల్లి::**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తినాయుడు మృతిపై అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.అనారోగ్య కారణంగా హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో గత వారం రోజుల నుంచి చికిత్స తీసుకుంటున్నారు అని పూర్తి ఆరోగ్యం తో యధావిధిగా కోలుకొని తిరిగి వస్తారని అందరూ ఆశించగా ఈరోజు ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించి కొద్దిసేపటి క్రితం స్వర్గస్తులయ్యారు అనే వార్త ఎంతో తీవ్రంగా కలచివేసిందని అన్నారు.నారా కర్జూరనాయుడు, అమ్మణమ్మ దంపతుల రెండో సంతానంగా జన్మించిన రామ్మూర్తి నాయుడు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక సేవలు అందించిన వ్యక్తిగా గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించారని పేర్కొన్నారు.రామ్మూర్తి నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఈ బాధాకరమైన సమయంలో కుమారులు కథానాయకుడు నారా రోహిత్ మరియు నారా గిరీష్ లకు దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఈ బాధ నుంచి త్వరగా కోలుకునే మానసికశక్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,మంత్రి లోకేష్ కి భగవంతుడు అందించాలని ఆశాబావం వ్యక్తం చేస్తూ నారా వారి కుటుంబ సభ్యులకు, అభిమానులుకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.



## జర్నలిజం జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) పుస్తకావిష్కరణ.

**-పుస్తకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**అక్షర విజేత మంగళగిరి...!**



రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం-జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) ప్రత్యేక పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ నందు శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర జర్నలిస్టులకు మంత్రి పార్థసారథి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్ట్ రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు జర్నలిజం బేసిక్స్ పుస్తకం తనను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. అదే విధంగా కొత్తగా జర్నలిజం లోకి ప్రవేశించే యువకులకు ఈ పుస్తకం ఒక దిక్సూచి వలె ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజంలో బేసిక్స్ నేను కూడా తెలుసుకోవటానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో జరుగుతున్న మంచి చెడులను వివక్షతా రహితంగా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీతో, చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగగలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం, జర్నలిస్టులు మెడకాయల మస్తాన్ రావు,బత్తుల సాంబశివరావు, లోకం చెప్పని నిజం ఎడిటర్ ఎస్.కె రఫీ, తెలుగుదేశం పార్టీ మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, ఈపూరిస్ టీవీ18 డైరెక్టర్ డాక్టర్ ఈపురి శేషగిరి, వినుకొండ నజరేత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం

**అక్షర విజేత గోపాలపట్నం::**

గోపాలపట్నం కళా సేవా పీఠం బాలల దినోత్సవం పురస్కరించుకుని గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో కళలు వాటి ఆవశ్యకత పై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గొరపల్లి బంగారాజు మాట్లాడుతూ నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారికి పిల్లలంటే చాలా ఇష్టం,ప్రధాని గా ఎంత తీరిక లేకున్నా ఎంతో కొంతసమయం పిల్లలతో గడపనిదే ఆయనకు రోజు గడిచేదికాదు,అందుచేతనే ఆయన పుట్టినరోజు ను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలియజేశారు,గోపాలపట్నం హై స్కూల్ హెచ్.ఎం. వేణుగోపాల్ ప్రసంగిస్తూ కళా సేవ పీఠం వారు చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు,ముందుగా వారందరికీ అభినందనలు తెలియజేస్తూ ఈ సంవత్సరం మా పాఠశాలలో విద్యార్థులకు కూడా పోటీలు నిర్వహించి సంస్కృతి సాంప్రదాయాలకు నేడు కళా సేవ పీఠం వారు ప్రాముఖ్యతను ఇవ్వడం అభినందనీయమని అన్నారు,కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు ప్రసంగిస్తూ నేటి తరం యువత పాశ్చాత్తు పోకడలపై దృష్టి పెట్టి మన సంస్కృతి ,సాంప్రదాయాలు, కళలు విస్మరిస్తున్నారని ఇలాగే కొంతకాలం పోతే మన కళలు అంతరించిపోయే ప్రమాదం ఉందని ఈ విషయమై విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థికి మన కళలు ,సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగించి వాటి పురోగతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు,గౌరవాధ్యక్షులు చందు సుబ్బారావు ప్రసంగిస్తూ గత తొమ్మిది సంవత్సరాలుగా బాలల దినోత్సవ కార్యక్రమాన్ని మా సంస్థ ద్వారా అనేక పాఠశాలలో నిర్వహిస్తూ కళలపట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను



ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొంతం నూకరాజేశ్వరావు, సహాయ కార్యదర్శి %వీచీఎ% శ్రీనివాసరావు, ఆర్గనైజర్ కొప్పిశెట్టి వెంకట్, %ూ%.జాకబ్ రాజు, గొరకల రామదాసు, పెద్దమళ్ళ నవీన్, మిద్ది అప్పారావు, గులిమి అప్పారావు, %ూ×జ% ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు బాబూరావు మాష్టారు, %ూ. ణ%. మేడమ్ సత్యకళ, స్కూల్ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర జోగి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## పత్తిపాటి రామదాసు పార్థిదేహానికినివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు

**అక్షర విజేత గణపవరం**



స్థానిక గణపవరం గ్రామం నాదెండ్ల మండలం అంబేద్కర్ కాలనీలోని ప్రత్తిపాటి సువర్ణ భర్త ప్రత్తిపాటి రామదాసు అనారోగ్యంతో మృతి చెందగా,వారింటికి వెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు లిఫ్ట్ ప్రెసిడెంట్ పెదవల్లి రాము మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెనుమల పెదబాబు , పెనుమల రుద్రయ్య, పెనుమల పౌలు, రాయపాటి ప్రభాకర్, వంగలపూడి రవి, సలికి నిడి శేషయ్య

# విశాఖ వేదిక గా వ్యవసాయ శాఖ ప్రాంతీయ సదస్సు

**అక్షర విజేత విశాఖ బ్యూరో::**

ఈ నెల 18, 19వ తేదీల్లో వ్యవిశాఖపట్టణం వేదికగా కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రాంతీయ స్థాయి సదస్సు జరుగుతుందని, దీనికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు,వ్యవసాయ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, నిర్వహిస్తున్న కార్యక్రమాలు, చేపడుతున్న ప్రాజెక్టులు తదితర అంశాలపై సదస్సు జరుగుతుందని, దక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి నుంచి వ్యవసాయ రంగ నిపుణులు, అధికార ప్రతినిధులు సుమారు 70 మంది భాగస్వామ్యం కానున్నారని తెలిపారు,18వ తేదీ తొలి రోజు స్థానిక రాడిసన్ బ్లూ హోటల్ లో వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు, సంస్కరణలు, నూతన వంగడాలు, నూతన వ్యవసాయ విధానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై చర్చ ఉంటుందని, భవిష్యత్తు కార్యాచరణపై మేధోపరమైన చర్చ సాగుతుందని పేర్కొన్నారు,రెండో రోజు 19వ తేదీన భీమిలి మండలం మజ్జిపేట గ్రామంలో వ్యవసాయ రంగ నిపుణులు, అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేస్తారని, ప్రకృతి వ్యవసాయ విధానాలు, ఇతర విధానాల ద్వారా పంటల సాగును పరిశీలిస్తారని వివరించారు, అదే గ్రామంలో వివిధ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, అలాగే డ్రోన్ ల వినియోగం, ఆవశ్యకతను తెలిపే విధంగా డెమో ఉంటుందని వెల్లడించారు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, కేంద్ర, రాష్ట్రాల వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శనివారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఈ మేరకు సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి రెండు రోజుల సదస్సును విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే అతిథులను ఆహ్వానించేందుకు, సహకరించేందుకు ఎయిర్ పోర్టు, రాడిసన్ బ్లూ హోటల్ వద్ద ప్రత్యేక హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. రాడిసన్ బ్లూ హోటల్ వద్ద ప్రధాన వేదికగా జరిగే ప్రాంతీయ సదస్సుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమన్వయ లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్



సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ పోర్టు పరమైన ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయి పర్యటన రోజున ప్రత్యేక వాహనాల ద్వారా నిపుణులను, అధికారులను మజ్జిపేట తీసుకెళ్లాలని అక్కడ పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతాపరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ చేయాలని చెప్పారు,సమావేశంలో ఏడీసీపీ రాజ్ కమల్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, వ్యవసాయ ఉన్నతాధికారులు, స్థానిక వ్యవసాయ శాఖ జేడీ అప్పలస్వామి, డీడీలు, ఏడీలు, లైజన్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్ల ఆస్తుల స్వాధీనానికి సమీక్ష



**అక్షర విజేత విశాఖ బ్యూరో::**

విశాఖపట్నం రేంజ్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా,ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగుకు ఆర్థికంగా మద్దతు తెలుపుతున్న వ్యాపారస్తులను మరియు గంజాయి కేసుల్లో వివిధ రూపాల్లో కూడబెట్టిన ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపినాథ్ జట్టి(ఐపిఎస్) సమీక్షించి రేంజ్ పోలీసు అధికారులకు తదుపరి కార్యాచరణకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమీక్ష సమావేశంలో ఐదు జిల్లాల ఇన్స్పెక్టర్లు, లీగల్ అడ్వైజర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యనమదుర్రు డ్రెయిన్ పై అప్రోచ్ లు వేయాలి...

**-రూ 40 కోట్లతో నిర్మించిన నిరుపయోగంగా ఉన్నాయి ..**

**వెంటనే అప్రోచ్లు చేయించాలి**

**-అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే అంజిబాబు...**

**అక్షరవిజేత,భీమవరం :**

భీమవరం పట్టణంలో 2014 సంవత్సరంలో సుమారు రూ 40 కోట్లతో యనమదుర్రు డ్రెయిన్ పై 3 బ్రిడ్జిలను నిర్మించడం జరిగిందని, ఇప్పటికి ఆ బ్రిడ్జి లకు అప్రోచ్ లు వేయాలని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యపై మాట్లాడారు. 3 బ్రిడ్జిలను నిర్మించడం జరిగిందని గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిందని, యుద్ధ ప్రతిపాదికన ఆ 3 బ్రిడ్జిలకు అప్రోచ్ లు వేయించి నిర్మాణం పూర్తి చేయాలనీ కోరారు. నిర్మాణం పూర్తి అయితే భీమవరం ట్రాఫిక్ ను పూర్తిగా ట్రాఫిక్ ను నియంత్రించ వచ్చునని, భీమవరం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.



# ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ గా చెనమల్ల..

## -సంబరమాశ్చర్యాలలో జిల్లా వాసులు...

అక్షరవిజేత,భీమవరం:

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనే లక్ష్యంగా జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి జనసేనాని ఆడుగు జాడల్లో నడుస్తున్న జన సైనికులకు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత లభిస్తోంది. దశాబ్ద కాలంగా ఎన్నో కష్టాలను, ఇబ్బందు ఎదుర్కొని ధైర్యంగా ముంద దుగు వేసిన జనసైనికుల కు నామినేటెడ్ పదవులు వరిస్తు న్నాయి. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు జనసే నాని ఆశయాలను చేరువ చేసేందుకు. కృషి చేసిన చెనమల్ల చంద్రశేఖర్ సేవలను అధిష్టానం గుర్తించింది.కాగా ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో ఇందులో మిత్రపక్షం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి రావడంతో జనసైనికులకు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వటం జరుగు తూంది.పచ్చిమగోదావరి జిల్లాకు చెందిన చెనమల్ల చంద్రశేఖర్ కు రాష్ట్ర స్థాయిలో పదవి వరించునున్నట్లు తెలు స్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి యాజమాన్యంలో నిర్వ హిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇండ స్ట్రీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరే షన్ లిమిటెడ్ డైరెక్టర్ పదవిలో చంద్రశేఖర్ నియమితులు కానున్నట్లు సమాచారం. జనసేన పార్టీ అధికారంలో కి వస్తేచాలు, జనసైనికుడు అనే గుర్తింపును మించిన పదవి లేదని నమ్మేవారిలో చంద్ర శేఖర్ఒక్కరు అని పలకడంలో అతిశయోక్తి లేదు. చేనమల్ల చంద్రశేఖర్ రాజకీయ ప్రస్థా నం2010లో భీమవరం పట్టణ ఆధ్యక్షునిగా చంద్రశేఖర్ ను నియమించారు. అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అప్ప గించిన బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ పార్టీ సిద్ధాం తాలను పాటిస్తూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. పార్టీ ఆయన సేవలను గుర్తిస్తూ 2021 లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి భాధ్యతలు కూడా అప్పగించడం అడిగింది. జిల్లా భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తుండడం పట్ల పార్టీ అధ్యక్షుడు ఆనతి కాలంలోనే పవన్ కళ్యాణ్ దృష్టికి ఆయన పేరు వెళ్లడం జరిగింది. పార్టీ పట్ల అంకిత భావం అందరితో ఆప్యాయంగా పలకరించే వ్యక్తి కి ఈ పదవి రావడం పట్ల జిల్లాకు చెందిన కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు కనబ రుస్తున్నారు.



# కొత్త కొత్త కార్లను విడుదల చేయడంలో అగ్రగామి మారుతీ...





## -మారుతీ సుజుకి డిజైర్ కారును ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...

అక్షరవిజేత,భీమవరం :

మార్కెట్లోకి కొత్త కొత్త కార్లు విడుదల చేయడంలోను వాహన దారులను మరింతగా ఆకట్టుకునే విధంగా అత్యాధు నిక ఫీచర్స్ లో జోడించడంలో అగ్రగామి మారుతీ సుజుకి అని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బీవీ రాజు కళాశాల రోడ్డులోని నావల్టి రెడ్డి అండ్ రెడ్డి మారుతీ షోరూంలో మారుతీ సుజికి ఇండియా వారి "కాంపాక్ట్ సెడాన్ డిజైర్ కారు" ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. భారతదేశంలో కార్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతుందని, పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా మారుతీ సుజుకి ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్ తో కార్లను రిలీజ్ చేస్తున్నారని అన్నారు. తాను కూడా మొట్టమొదటి సారిగా సుజికి వాహనాన్ని వాడనని, మంచి ఇంజన్ కండిషన్ ఉంటుందని అన్నారు. నావల్టి రెడ్డి అండ్ రెడ్డి గ్రూప్ చైర్మన్ జి రామకృష్ణ రెడ్డి, ఎండి రేఖరెడ్డి, జనరల్ మేనేజర్ సాయికృష్ణ మాట్లాడుతూ 5 స్టార్ రేటింగ్, భద్రత ప్రమాణాలతో పెట్రోల్, సిఎన్ జి లచే అందుబాటులో ఉందని, భీమవరం, తణుకు, దిగమర్రు, కొవ్వూరు, తాడేపల్లి గూడెం నిడదవోలు బ్రాంచ్ లలో అందుబాటులో ఈ వాహనం లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, చింతలపాటి బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు బాల్యం నుంచే గ్రంధాలయాలను అలవాటు చేయాలి .. ఆర్టీఐ ప్రసాద్..







అక్షరవిజేత,భీమవరం :

తల్లితండ్రులు ఉపాధ్యాయు లు పిల్లలను బాల్యం నుండి గ్రంథాలయాలకు అలవాటు చేయాలని, గ్రంథాలయాల ద్వారా జ్ఞనసంపద వర్తిస్తుం దని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ ఎంవి ప్రసాద్ అన్నారు. చదువురుల సంఘం, గ్రంథాల య అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా భీమవరం సిఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ వ్యాధిపై, రోడ్డు ప్రమాదాలపై, గ్రంథాలయ ఆవశ్యకతపై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోని మేధావులంతా గ్రంథాలయాలను అనుసరించే వారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వారోత్సవాలను నిర్వహించడం ద్వారా గ్రంథాలయాలపై అవగాహన కలుగుతుందన్నారు. మెడికల్ ఆఫీసర్ డా ప్రసాద్ (యుపిహెచ్ సి) మాట్లాడుతూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అంతుపట్టని వ్యాధులు ఎన్నో వస్తున్నాయని, ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించాలని అన్నారు. కళాశాల సెక్రటరీ డా చిడే సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా సకుమల్ల సత్యనారాయణ, కోశాధికారి వడుపు గోపి మాట్లాడుతూ నేటి విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో రాణించాలని అన్నారు. చదువరుల సంఘం అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 62 మంది విద్యార్థులకు వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ నిషేధం, గ్రంథాలయ ఆవశ్యకతపై వ్యాసరచన వక్తృత్వ పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి ముగింపు రోజున బహుమతులను అందజేస్తామని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, విద్యార్థులు పాల్గొన్నారు

# వెంకటరామిరెడ్డి మృతి కీ కారణం అయిన మల్లికార్జున పై కేసు నమోదు చేయాలి-సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండ్

అక్షర విజేత ప్రతినిధి కర్నూల్,

డోన్ మండలం కొత్త బురుజు గ్రామానికి చెందిన వివోఎ వెంకటరామిరెడ్డి మృతికి కారణమైన ఏపీవో మల్లికార్జున, సి సి ఈశ్వరమ్మ లపై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టి మృతుడుకుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ,సిపిఐ డోన్ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ కార్యదర్శి మోట రాముడు డిమాండ్ చేశారు.వెంకటరామిరెడ్డిని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారిన పొదుపు ఏపీఎం మల్లికార్జున,సీసీ ఈశ్వరమ్మల వేధింపులు తారా స్థాయికి చేరి రాజీనామా చేయాలంటూ నిత్యం వేధింపులకు గురి చేసారు,గ్రామైక్య సంఘం సమావేశం ఏర్పాటు చేయండి. అని సభ్యులు వ్యతిరేకిస్తే రాజీనామా చేస్తానని వెంకటరామిరెడ్డి నెత్తి నోరు మొత్తుకున్నా అధికారులు వినేవారు కాదని పైగా వెంకటరామిరెడ్డిని వివోఎ గా తొలగించామని,గ్రామంలో దండోరా వేయించడమే గాక బలవంతంగా రికార్డులు స్వాధీనం చేసుకొని గ్రామంలో ఆ కుటుంబానికి అవమానం చేశారని, తీవ్ర ఆవేదన గురై మానసికంగా వేధింపులకు గురి చేయడంతో అవమానాలను భరించలేక మానసిక ఆందోళనకు,తీవ్ర మనస్థాపానికి గురి అయిన వెంకటరామిరెడ్డి గుండెపోటుతో మరణించారు. ఆయన మరణానికి కారణమైన ఏపిఎం మల్లికార్జున,సీసీ ఈశ్వరమ్మ కారణమని వారిని వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదుచేసి విచారణ చేపట్టి వెంకట్రామిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటన చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అధికార పార్టీకి తొత్తులుగా మారిన డోన్ ప్రాజెక్టు వెలుగు అధికారులు ఏపిఎం,సీసీలు వెంకటరామిరెడ్డి తో పాటు ఇంకా కొంతమంది వివోఎ లను ఇదే విధంగా తొలగించి ఎన్నో సంవత్సరాలుగా జీవనోపాధి పొందుతున్న వారి కుటుంబాలను వీధులపాలు చేశారని నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన వివోఎ లను వెంటనే విధులలోకి తీసుకోవాలని నిబంధనలను అతిక్రమించి వెంకటరామిరెడ్డి మరణానికి కారణమైన ఏపిఎం మల్లికార్జున,సీసీ ఈశ్వరమ్మ లను వెంటనే సస్పెండ్ చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, వారు ప్రభుత్వాధికారులను డిమాండ్ చేశారు.



# ఏరియా ఆసుపత్రి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే దివ్య...

అక్షర విజేత కోటనందూరు.




కాకినాడ జిల్లా, తుని ఏరియా ఆసుపత్రి సమస్యలను ఎమ్మెల్యే యనమల దివ్య ఈరోజు(శనివారం)శాసనసభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో దివ్య మాట్లాడుతూ ముందుగా ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ 100 పడకల ఆసుపత్రి కి తుని, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల నుండి ఎక్కువమంది ప్రజలు వైద్యం కోసం వస్తారని వివరిస్తూ, ఈ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో ఎమ్మారై స్కానింగ్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, థైరాయిడ్ సెంటర్ లు అవసరమని అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలు పరిష్కరించాలని శాసనసభ స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# గాయపడిన ఎస్సై మరియు హెూంగార్డును పరామర్శించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు.





అక్షర విజేత పల్నాడు జిల్లా

పోలీసు విధులలో భాగంగా వెల్దుర్తి వెళ్లి వస్తున్న నాగార్జునసాగర్ ఎస్సై షేక్ మొహమ్మద్ షఫీ మరియు హెూంగార్డు 804 నాగెండ్ల బ్రహ్మం లకు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది.బలమైన గాయాలు తగిలి నరసరావు పేట జిబిఆర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న హెూంగార్డు బ్రహ్మం ను, మాచర్ల రవితేజ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నాగార్జునసాగర్ ఎస్ఐ షేక్ మొహమ్మద్ ఎస్పీ పరామర్శించారు.హాస్పిటల్ డాక్టర్లను గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. హెూంగార్డ్ బ్రహ్మనికి మెరుగైన చికిత్స అందించవలసిందిగా జిబిఆర్ హాస్పిటల్ డాక్టర్ కి మరియు హెూంగార్డు ఆర్ ఐ కృష్ణ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు గురజాల డిఎస్పీ,మాచర్ల రూరల్ సీఐ,యస్.బి సిఐ బండారు సురేష్ బాబు మరియు హెూంగార్డు ఆర్ ఐ కృష్ణ పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికుడు శంకరరావు



అక్షర విజేత,రాజుపాలెం:

నవంబర్ 14 బాలల దినోత్సవం సంధ్బంగా పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజక వర్గం, రాజుపాలెం మండలం, కొండమోడు వీరమ్మ కాలనీలో ఉన్న దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించుచున్నారు. దానిలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేత. అనాథ పిల్లలు, వృద్దులకు దుప్పట్ల పంపిణీ, పుస్తకాలు, పెన్నులు పంపిణీ కార్ర్యమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజుపాలెం మండల తహసిల్దార్ దుర్గేశ్వరరావు, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈఓ మల్లికార్జున శర్మ,డీ.సీ.పీ.ఓ శౌరి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సమాజ సేవకు అంకితమైన శంకర్రావును అందరూ అభినందించాలని, శంకరరావు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు,అనాథ పిల్లలు, వృద్దులకు సేవ చేయటం గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో కొంతమంది మాత్రమే చేయగలుగుతారని, దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా సామాజిక కార్యక్రమాలు చేయటం ఎంతో సంతోషంగా ఉందని, నిరంతర శ్రామికుడు శంకర్రావు అన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ సమాజ సేవ చేయటం గొప్ప భాగ్యం అని, ఇలాంటి అవకాశం శంకరాకు రావటం అదృష్టం అని అన్నారు. భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పిల్లలను ఎంతగానో ప్రేమించే వారని విన్నాము. నేడు శంకర్రావు పిల్లలను ప్రేమించడం స్వయంగా చూస్తున్నాము అన్నారు. మన ఇంట్లో ఉన్న సొంత పిల్లలను చూసుకోవటం చాలా కష్టంగా ఉంటుందని, అలాంటిది ఎంతోమంది అనాథ పిల్లలను, వృద్ధులను చేరదీసి ఆశ్రమంలో అవకాశం కల్పించడం గొప్ప విషయమని ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మరియు నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ అధ్యక్షుడు గరికపాటి శంకర్రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణ లత, సూపర్నెంట్ బసవకుమారి,టైపిస్టు నిర్మల, పి.ఎస్.ఆర్ కాలేజీ డైరెక్టర్ కోనేటి నరసింహారావు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# లితెదేపాలో కష్టపడిన వారికే పదవులు...



## తోట సీతారామలక్ష్మి....

అక్షరవిజేత,భీమవరం:

భీమవరం టిడిపి నియోజక వర్గ కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ రజక కార్పొరేషన్ డైరెక్ట్ గా నియమితులైన ఉప్పులూరి చంద్రశేఖర్ ను పలువురు ఎన్డీఏ కుటమి నాయకులు శాలువ పుష్ప గుచ్చా లతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీలో అంకితభావంతో కష్టపడి పనిచేసే వారికే పదవులు లభిస్తాయని త్వరలో నియమించబోయే నామినేటెడ్ పదవులలో అన్ని సామాజిక వర్గాల ఎన్డీఏ కుటమి నాయకులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకురి రామలింగరాజు వీరవాసరం, భీమవరం మండలాల ఎన్డీఏ కూటమి టిడిపి బిజెపి జనసేనపార్టీ నాయకులు జవ్వాది బాలాజీ ఆకుల లీలాకృష్ణ కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేవు వెంకన్న కౌరు పృద్వీశంకర్ బోడ్డు రేవతిమోహన్ యరకరాజు గోపాలకృష్ణంరాజు మల్ల శ్రీరామమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు.....

అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, పి కొట్టాం గ్రామంలో ఆయిల్ ఫామ్ రైతులకు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పతాంజలి మేనేజర్ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు పామాయిల్ పంట వేయడం ద్వారా మంచి రోజులు వచ్చాయని, ఒక ఎకరాకు 70 వేల నుండి లక్ష రూపాయల వరకు నికర ఆదాయం తీసుకుంటున్నారని, పామాయిల్ పంట యాజమాన్య పద్ధతులు గురించి వివరించి ప్రస్తుతం పామాయిల్ మొక్కలు కంపెనీవారు పూర్తి ఉచితంగా అందిస్తున్నారని తద్వారా రైతులందరూ సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జే అయ్యప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఎం చక్రధర్ మరియు రైతులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్ వెంకటనగరం గ్రామానికి చెందిన యువతి అదృశ్యం....

అక్షర విజేత కోటనందూరు.



ది.వి.15.11.2024 వ తేదీన ఉదయం 10.30 గంటలకు కాకినాడ జిల్లా,తుని మండలం, %చీ.నా%.వెంకటనగరం గ్రామానికి చెందిన కోరకంటి విమల తండ్రి సింహాచలం, వయస్సు-22 సం.లు, అను ఆమె టైలరింగ్ శిక్షణ కొరకు ప్రతీ రోజు లాగానే వచ్చినట్లు, తిరిగి ఆమె తన ఇంటికి వెళ్లనట్లు, కనపడుటలేనట్లు, ఆమె తండ్రి కోరకంటి సింహాచలం కోటనందూరు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదుపై ఈ రోజు అనగా ది.వి.16.11.2024 వ తేదీన కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ వుమెన్ మిస్సింగ్ కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. సదరు మిస్సింగ్ వుమెన్ గురించి ఏదైనా సమాచారం తెలిసిన ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు నెం.9618284615, 8297111727 కోటనందూరు యస్.ఐ ఫోన్ నెం.9440900773, తెలియపరచాలని తెలియజేశారు.

## మలమహానాడుఅనుసంధ సంఘాలను విజయవంతం చేయండి

అక్షరవిజేత. రామకుప్పం:-



మండల పరిధిలోని ఈనెల 23వ తేదీన పలమనేరు పట్టణ కేంద్రంలో నిర్వహించబోవు మాలల ఐక్యవేదిక సమావేశానికి మాల మహానాడు అనుబంధ సంఘాలు అందరు కూడా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలోని శివాజీ నగర్ కాలనీ నందు మండలంలోని మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ యమల సుదర్శనం గుండాల మనోహర్ పెన్వెల్ సింహ సతీష్ మహేష్ అంజి గోవర్ధన్ శ్రీరాములు రామచంద్ర రమేష్ కన్నప్ప మరియు మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## తణుకు లో నాగ సాధువు లేడీ అఘోరా హల్చల్

అక్షరవిజేత,తణుకు:



తణుకు బొమ్మల వీధి పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ రాజ యోగి డాక్టర్ రాజేష్ నాత్ జి అఘోరి ( ఉజ్జ యిని ) గృహమునకు విచ్చేసి మర్యా దపూర్వకంగా కలవ డం జరిగింది. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం తన పోరాటం ఉంటుందని, మహిళల పై, చిన్నారులపై జరుగుతున్న అత్యాచా రాలను, అఘాత్యాలను సహించబోనని ఇలా చేసేవా రిపై కఠిన చర్యలు తీసుకోవాలి అంటూ ఘాటుగా హెచ్చరిం చారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి పట్ల యనమల దిగ్భ్రాంతి....

అక్షర విజేత కోటనందూరు.




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేసారు.నాయుడు మృతి తెలుగు దేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుగా పేర్కొన్నారు.నారా రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారని యనమల గుర్తు చేశారు. 1994 నుండి 1996 వరకు తనతో సహచర శాసనసభ్యుడిగా పనిచేశారని, ఆయన విశిష్టమైన సేవలు మరవలేనివని స్పష్టంచేశారు.నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు రామకృష్ణుడు తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై పార్లమెంట్లో గళం.





### - అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ను కలిసిన సాధన కమిటీ అధ్యక్షులు బి ఎం నాదే ఆలీ ( నాదల్ )

అక్షర విజేత డి హిరేహల్

అనంతపురం జిల్లాలోని అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతం రాయదుర్గం నియోజకవర్గమని. ఇక్కడ భారీ విద్యుత్ గాలి మరలు భారీ పరిశ్రమలు స్థాపించడానికి రిజర్వాయర్లు గనులు అందుబాటులో ఉన్నవి కనుగా ప్రస్తుతము మా స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ డి హిరేహల్ మండలంలోని స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై ప్రయత్నిస్తున్నాము. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మా వంతు అన్ని రకములుగా నాయకులను గెలిపించుటకు కృషి చేశామన్నారు.మన కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల వరద వస్తుంది అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గారి కృషితో గ్రీన్ ఎనర్జీ సోలార్ విండ్ పవర్ కార్ల తయారీ పరిశ్రమ నీపాన్ స్టీల్ వంటి పెట్టుబడులు తో రాష్ట్రం భారీ అభివృద్ధి జరుగుతోందని తమ రాయదుర్గం నియోజకవర్గం కు ఇటువంటి భారీ పారిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మందికి యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించాలని నియోజకవర్గాన్ని మెకానిజం అభివృద్ధి చెందించాలని రైల్వే బెంగుళూరు జాతీయ రహదారి ఉన్నది ఉ%శీ%తకల్లు రిజర్వాయర్ ద్వారా ఓబులాపురం గనులతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనకు పార్లమెంట్లో ప్రస్తావన చెయ్యాలని నాదల్ తెలపగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్లో ప్రస్తావిస్తామని. కేంద్ర మంత్రులతో నారా లోకేష్ తో చర్చిస్తానని ఎంపీ గారు నాదల్ హామీ ఇచ్చినారు.

# సహకార సంఘాల ద్వారా రైతులకు నాణ్యమైన సేవలు..





### -సహకార వ్యవస్థ అతిపురాతనమైనది .. ఏజిఎం శంకర్ నారాయణ..

అక్షరవిజేత,భీమవరం :

సహకార సంఘాల ద్వారా రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని, వారికి అవసరమైన అన్ని రుణాలు ఇవ్వడంలో సహకార బ్యాంకు ముందుంటుందని జిల్లా సహకార సంఘ బ్యాంక్ ఏజిఎం శంకర్ నారాయణ అన్నారు.

సహకార సంఘాల బ్యాంక్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు బ్యాంక్ చరిత్రలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఏజిఎం శంకర్ నారాయణ మాట్లాడుతూ సహకార వ్యవస్థ అతిపురాతనమైనదని, వంద ఏళ్ల చరిత్ర ఉన్న సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసి రైతులకు సేవలు అందిస్తామన్నారు. మేనేజర్ డి వెంకటరెడ్డి నాయుడు మాట్లాడుతూ గతంలో రైతులకు సహకార బ్యాంకుల ద్వారా కేవలం పంట రుణాలు మాత్రమే అందించేవారమని, నేడు రైతులకు అవసరమైన ఇంటి రుణాలు, పిల్లలకు అవసరమైన విద్యారుణాలు, బంగారు నగలు తాకట్టుపై తక్కువ వడ్డీకి రుణాలతో పాటు కమర్షియల్ బ్యాంకుకు దీటుగా తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్నామన్నారు. ఉద్యోగులు సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం 34 మంది విద్యార్థులకు పోటీలను నిర్వహించగా 14 మందికి బహుమతులను అందించామని నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది వి సురేష్, ఏం జానకి రామ్ తేజ, సిహెచ్ గోపీకృష్ణ, సర్ సివి రామన్ స్కూల్ ప్రిన్సిపల్ పెండ్యాల సరిత శైలజ, కల్యాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## జోలా తోరణం వేడుకలో పాల్గొన్న రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు.

అక్షర విజేత, గోకవరం.



స్థానిక శ్రీ రామ సత్యనారాయణ స్వామి ఆలయంలోని శ్రీ గోకర్ణేశ్వర స్వామి శివాలయం వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా శు క్రవారం రాత్రి నిర్వహించిన జోలా తోరణం వైభవంగా జరిగింది. ఈ వేడుకలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. శివాలయంలోని శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం చుట్టు, జోలా తోరణం కింద నుంచి స్వామి వారి పల్లకిని కంబాల శ్రీనివాస రావు, భక్తులు కలసి ఊరేగించారు. భక్తులు, మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, వేడుకను తిలకించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితకు స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం



డోన్ పట్టణంలోని నెహ్రూ నగర్ కాలనీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న కవి రాజహంస బిరుదాంకితులైన తోగట సురేష్ బాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది డోన్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సందర్భంగా స్ఫూర్తి సేవా సమితి సభ్యులు శనివారం సురేష్ బాబు కి విద్యార్థుల మధ్యన శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ కాలనీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, సురేష్, మోహన్ గౌడ్, నారాయణ స్వామి, బ్రహ్మానందరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ ! సీఐ నాయక్



గోపాలపురం మండలం అక్షర విజేత,

మండలంలోని సాగిపాడు గ్రామాలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు దేవరపల్లి సీఐ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నాయక్ మాట్లాడుతూ మండలంలో సాయిపడు గ్రామానికి చెందిన భమిడి శారద ఇంట్లో ఉండగా గుర్తుతెలియని ఇద్దరూ మాస్కల్ ధరించి ఇంటిలోకి చొరపడ్డారు. ఆ సమయంలో మొన్న ఇద్దరు మహిళలపై దాడి చేసి వారిని ఇనుప రాడ్లతో తలపై కొట్టి దొంగతనం చేసినట్లు తెలిపారు. సుమారు మూడు లక్షల 50 వేల రూపాయలు నగదు 40 కాసుల బంగారం మరియు వెండి వస్తువులు దొంగిలిచ్చినట్లు ఆమె ఫిర్యాదులో చెప్పడం జరిగిందన్నారు. సీఏ ఆధ్వర్యంలో ఎస్సై సిబ్బందితో కలిసి ఎంతో కష్టపడి వ్యవహరించి దొంగలను పట్టుకున్నామన్నారు. వీరు వద్ద నుండి 40 కాసుల బంగారం 2,70,000 నగదును స్వాధీనం చేసుకున్న మన్నారు. వీరుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ముద్దాయిలను కొవ్వూరు కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు. చోరీ జరిగిన తక్కువ సమయంలోనే. కేసును సాధించినందుకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు



# రైతులు ఎంపిక చేసుకున్న మిల్లులో ధాన్యాన్ని అమ్ముకోడానికి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...





**-ధాన్యం కొనుగోలులో మన పశ్చిమ గోదావరి జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా రైసు మిల్లర్సు మంచి సహకారం అందించాలి..**

**-జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి...**

అక్షరవిజేత,భీమవరం:

శనివారం జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో జిల్లాలో ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులు,రైసు మిల్లర్సుతో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రైతు సేవా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు.రైతులు ఎంపిక చేసుకున్న మిల్లుకు ధాన్యాన్ని పంపే వేసులు బాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించినందున, ప్రతి రైతుకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 23 వేలు టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 54 కోట్లు రూపాయలు ఆయా రైతులు బ్యాంకు ఖాతాలో జమచేశామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది రైతులు కోతలు కోశారు, ధాన్యం కళ్ళల్లో ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. ధాన్యంతో మిల్లు వద్దకు వచ్చిన వాహనాలను తక్కువ సమయంలో దిగుమతి చేసి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ధాన్యం విక్రయించే రైతులకు కూడా కచ్చితంగా ప్రభుత్వ మద్దతు ధర అమలు అయ్యేలా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు ఆదేశించారు. అవసరమైన గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా సమకూర్చాలన్నారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి కమిటీలు నిత్యం రైతులకు అవగాహన కల్పించి మంచి సేవలు అందించాలని తెలిపారు. ధాన్యం విక్రయాలలో ఏదైనా సమస్య ఎదురైతే రైతు సేవా కేంద్రాలను మండస్థాయి కమిటీలను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. రైతులకు ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా కలెక్టరేట్లో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నెం.8121676653 నందు సంప్రదించాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై మేనేజరు టి.శివరామప్రసాదు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, డి యస్ వో యన్.సరోజ, ఏ యస్ వో యం.రవి శంకర్, సహాయక మేనేజరు పి.డి.యన్. సత్యనారాయ ణ,జిల్లా రైసు మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, కార్యదర్శి కొత్త శ్రీనివాస్, డిస్టిక్ ప్యాడి పొక్యూర్మెంట్ సభ్యులు, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం రాయలంలో నవంబర్ 18న ప్రారంభించ నున్న కొత్త రెడ్ క్రాస్ కాంపోనెంట్ రక్త కేంద్రం...








**-అత్యవసర పరిస్థితుల్లో పశ్చిమ గోదావరి ప్రజలకు అందుబాటులోకి రానున్న రక్తదాన కేంద్రం...**

**-ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ సమకూర్చిన రూ.1.5 కోట్లు మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్..**

**-జిల్లా ఉద్యోగుల, ప్రజల నుండి సేకరించిన నిధులతో అదనపు సౌకర్యాలు ఏర్పాటు..**

**-ఈ బ్లడ్ సెంటర్ ఏర్పాటుతో రెడ్ క్రాస్ ద్వారా పశ్చిమ గోదావరిలో జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటైన మూడు బ్లడ్ సెంటర్లు...**

**- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియు కలెక్టర్ చదలవాడ నాగరాణి...**

అక్షరవిజేత,భీమవరం:

జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం రాయలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతనంగా నిర్మించిన బ్లడ్ సెంటర్ ను నవంబర్ 18 సోమవారం ప్రారంభించ నున్నట్లు తెలిపారు. అత్యా ధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ ద్వారా జిల్లాలోని ఆసుపత్రులకు స్థిరమైన, సురక్షితమైన రక్తాన్ని అందించే లక్ష్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తదాన పద్ధతుల్లో నాణ్యత మరియు భద్రత యొక్క అత్యున్నత ప్రమాణాలతో రక్త సేకరణ, పరీక్ష మరియు నిల్వ సౌకర్యాలను అత్యంత పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవల యొక్క విస్తృత నెట్వర్క్ ద్వారా, సంస్థ అవసరమైన కమ్యూనిటీలకు అవసరమైన సహాయాన్ని అందిస్తుంది, రక్తదాన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, విపత్తు సహాయక చర్యలు మరియు ప్రజా సంక్షేమాన్ని మెరుగుపరచ డానికి ఇతర ముఖ్యమైన సేవలకు అందించడం జరుగుతుంద న్నారు.

ఈ రక్త కేంద్రంలో ఆధునిక మౌలిక సదుపాయాలు రక్త సేకరణ, పరీక్ష, ప్రాసెసింగ్ మరియు నిల్వ కోసం అధునాతన సాంకేతికత మరియు సౌకర్యాలను కలిగి ఉంటుంది. రక్తదాతలు మరియు గ్రహీతలకు అత్యంత భద్రతను నిర్ధారించడానికి అన్ని విధానాలు కఠినమైన భద్రత మరియు నాణ్యత ప్రోటోకాల్ ను అనుసరించడం జరుగుతుంది. సమీపంలోని ఆసుపత్రులలో రక్తం కోసం పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడం, అత్యవసర పరిస్థితులు, శస్త్రచికిత్సల సమయంలో ప్రాణాలను రక్షించే సహాయాన్ని అందించడమే ఈ రక్త కేంద్రం లక్ష్యం అన్నారు.



INVITATION

INDIAN RED CROSS SOCIETY | WEST GODAVARI DISTRICT BRANCH

THE MANAGING COMMITTEE OF
INDIAN RED CROSS SOCIETY (IRCS), WEST GODAVARI DISTRICT BRANCH
Cordially Invite you for the Inauguration of
Indian Red Cross Society BLOOD CENTRE, BHIMAVARAM
BY

Shri Bhupathiraju Srinivasa Varma garu,
Hon'ble Minster of State for Heavy Industries & Steel,
Govt. of India

Shri Nimmala Rama Naidu garu,
Hon'ble Minster for Water Resources Development
Govt. of Andhra Pradesh

Shri P. Ramanjaneyulu garu,
Hon'ble MLA, Bhimavaram

Smt. C. Naga Rani, I.A.S.,
Hon'ble Collector and District Magistrate
President, Indian Red Cross Society
West Godavari

on 18th November, 2024, 10.05 A.M.

INDIAN RED CROSS SOCIETY

Scan For Location

Rayalam, Near Panchayathi Office, BHIMAVARAM- 534208.











# మత్స్య పురి గ్రామంలో అలుగు డేవిడ్ రాజు అనే బెల్ట్ షాపు నిర్వాహకుడి పై ఎక్సైజ్ అధికారులు దాడి... -08 మద్యం సీసాలను స్వాధీనం...కేసు నమోదు..!



అక్షరవిజేత,మత్స్యపురి:

పశ్చిమగోదావరి జిల్లా మధ్య నిషేధ మరియు అబ్కారీ అధి కారి ఆర్. ఎస్. కుమరేశ్వరణ్ ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి. ప్రసాద్ రెడ్డి ఆధ్వ ర్యంలో భీమవరం ఇ ఎస్టి ఎఫ్ వారు వీరవాసరం మండ లం మత్స్య పురి గ్రామంలో జరిపిన దాడులలో అలుగు డేవిడ్ రాజు అనే బెల్ట్ షాపు నిర్వాహ కుడిని అరెస్టు చేసి అతని వద్దనుండి 08 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని భీమవరం ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. ఈ దాడులలో సబ్ ఇన్స్పె క్టర్ఎల్. రమాదేవి మరియు సిబ్బందీ శ్రీనివాసరావు, సురేష్ రాజు, వై.సీ. శ్రీనివాసరావు, శ్రీకాంత్, సందీప్, గణేష్ పాల్గొన్నారు. అంతేకాకుండా పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా బెల్ట్ షాపు నిర్వాహకులపై విస్తృతంగా దాడులు నిర్వహించి 22 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 199 మద్యం సీసాలు స్వాధీన పరుచుకుని కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో ఎవరైనా అనధికారంగా మద్యం అమ్మిన వారిపై మరియు వారికి మద్యం సరఫరా చేసిన షాపు యాజమానుల పై కఠిన చర్యలు తీసుకొనబడతాయి.

# తొలిసారిగా స్పేస్ ఎక్స్ పై ఆధారపడుతున్న ఇస్రో..!




హైదరాబాద్ : గత కొన్నేళ్లలో అంతరిక్ష రంగంలో ఎంతో పురోగతి సాధించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో%ఔ% ఆశ్చర్యకరంగా ఎలాన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ద్వారా ఓ ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపాలని నిర్ణయించింది. ఇతర దేశాలకు చెందిన శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపిస్తూ భారీగా ఆర్జిస్తున్న ఇస్రో%ఔ% ఇప్పుడు స్పేస్ ఎక్స్ ద్వారా తన శాటిలైట్ ను రోదసిలోకి పంపించడం వెనుక బలమైన కారణమే ఉంది. ఇస్రో ఇప్పటిదాకా భారీ సైజు ఉండే ఉపగ్రహాలను తన బాహుబలి రాకెట్ మార్క్-3 ద్వారా రోదసిలోకి పంపిస్తోంది. అయితే మార్క్-3 రాకెట్ 4,000 కిలోల బరువున్న శాటిలైట్లను మాత్రమే భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టగలదు. ఇస్రో రూపొందించిన తాజా కమ్యూనికేషన్ శాటిలైట్ జీశాట్-ఎన్2 (%+టూూ-చీ%2) బరువు 4,700 కిలోలు. ఈ కారణంతోనే ఇస్రో స్పేస్ ఎక్స్ పై ఆధారపడుతోంది. స్పేస్ ఎక్స్ కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ త్వరలోనే జీశాట్-ఎన్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. స్పేస్ ఎక్స్ కు చెందిన రాకెట్ ను ఉపయోగించుకుని ఇస్రో చేపడుతున్న మొదటి వాణిజ్యపరమైన ఉపగ్రహ ప్రయోగం ఇదే. కాగా, జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా%ఔ% విమానాల్లో ఇంటర్నెట్ సేవలు అందించడానికి వీలుపడుతుంది. అంతేకాదు, భారతదేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ విస్తరణ సాధ్యపడుతుంది.

# హైదరాబాద్, ఆంధ్ర పోరు డ్రా



## -, ఆంధ్ర పోరు డ్రా శతకం చేజార్చుకున్న తన్మయ్ అగర్వాల్

-హైదరాబాద్ : తెలుగు జట్ల రంజీ సమరం ఎటువంటి డ్రామా లేకుండా చప్పగా ముగిసింది. నాలుగు రోజుల ఆటలో ఇరు జట్లు విజయం కోసం అదనపు రిస్క్ తీసుకోలేకపోయాయి. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగిన హైదరాబాద్, ఆంధ్ర రంజీ ట్రోఫీ మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో 147 పరుగుల ఆధిక్యం సాధించిన ఆంధ్ర జట్టు విలువైన 3 పాయింట్లు ఖాతాలో వేసుకోగా.. హైదరాబాద్‌కు ఒక్క పాయింట్ మాత్రమే లభించింది. ఎలైట్ గ్రూప్-బిలో ఐదు మ్యాచుల్లో 9 పాయింట్లతో హైదరాబాద్ ఆరో స్థానంలో నిలువగా..ఐదు మ్యాచుల్లో నాలుగు పాయింట్లతో ఆంధ్ర ఏడో స్థానానికి పరిమితమైంది. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 448 పరుగులకు ఆలౌట్ కాగా.. షేక్ రషీద్ (203), కరణ్ షిండె (109) శతకాలతో రాణించారు. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 301 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 51 ఓవర్లలో 193/1 పరుగులు చేసింది. తన్మరు అగర్వాల్ (95), అభిరాత్ రెడ్డి (70 నాటౌట్) రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించిన తన్మరు.. ఐదు పరుగుల తేడాతో మ్యాచ్‌లో రెండో శతకానికి దూరమయ్యాడు. ఆంధ్ర స్టార్ షేక్ రషీద్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఈ మ్యాచ్‌తో రంజీ ట్రోఫీ తొలి దశ ముగిసింది. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ అనంతరం రంజీ ట్రోఫీ పున ప్రారంభం కానుంది. హైదరాబాద్ తన చివరి రెండు మ్యాచుల్లో హిమాచల్ ప్రదేశ్, విదర్భతో తలపడనుంది. జనవరి 23 నుంచి సొంతగడ్డపై హిమాచల్ ప్రదేశ్‌తో.. జనవరి 30 నుంచి నాగ్‌పూర్‌లో విదర్భతో హైదరాబాద్ ఆడనుంది.